RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 16 పేజీలు: 04 సోమవారం 30 జూన్ 2025

## మేకిన్ ఇండియా' కాదు. 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ'



మన సాక్షి గొంతుక డెస్క్ 'మేకిన్ ఇండియా' కాదు 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ' అన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ నినాదం, లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారుదిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని, తెలంగాణను ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆదివారం హైటెక్స్ లో 'ది ఫెడరేషన్ ఆప్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ ఆప్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ టీసీసీఐ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్ పో(ఐఐటీఈఎక్స్) - 2025' ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు

# సీఎం కి కేంద్రమంత్రి సవాల్

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే ఏమిటో ప్రధాని మోదీని చూసి తెలుసుకోమంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మరి నువ్వు సిద్ధమా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రాజకీయాల కోసం ఇలా మాట్లాడితే.. ఎలా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. మీరు, మీ క్యాబినెట్ సహచరులు ఇలా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారుతెలంగాణ ప్రజల కోసమే పని చేస్తామని.. అంతేకానీ సీఎం రేవంత్ రెడ్డి కోసం.. కాంగ్రెస్ పార్టీ కోసం తాము పని చేయబోమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు. మెట్రో డీపీఆర్ గత వారమే కేంద్రానికి ఇచ్చారన్నారు.




## మీడియా పేరుతో దాడి చేస్తే ఖబడ్దార్!

మన సాక్షి గొంతుక డెస్క్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోంది. మీడియా ముసుగులో కొందరు స్లాటర్ హౌజ్‌లు నడుపుతున్నారు' అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై మీడియా ముసుగులో ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నామన్నారు.ఆదివారం ఆయన సూర్యాపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయలో ఘాటుగా స్పందించారు. కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిత్వాలను హననం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మీ దాడులకు మేం ప్రతి దాడులు చేస్తే తట్టుకోలేరన్నారు. సంవత్సరమున్నర కాలంగా మీడియాను అడ్డం పెట్టుకుని కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మమ్మల్ని ఇబ్బంది పెట్టే వారిని ఎవరినీ వదిలిపెట్టబోమన్నారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డిని చూసి మురుస్తున్న వారిని భవిష్యత్‌లో ఎవరూ కాపాడలేరన్నారు.



## 90 డిగ్రీల వంతెన.. ఏడుగురు ఇంజినీర్లపై వేటు

మన సాక్షి గొంతుక డెస్క్ మధ్యప్రదేశ్‌లో ఇటీవల నిర్మించిన ఓ రైల్వే వంతెన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ వంతెన 90 డిగ్రీల మలుపుతో నిర్మించడమే అందుకు కారణం.ఇలాంటి డిజైన్‌లను రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం తాజాగా ఏడుగురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటు విధించింది. మరో విశ్రాంత చీఫ్ ఇంజినీర్‌పై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది.



## నక్సల్స్ రహిత దేశంగా మారుస్తాం




మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణను నక్సల్స్‌కు అడ్డాగా చేయొద్దని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్ రైతు సమ్మేళనం, జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవ సభలో అమిత్ షా పాల్గొని మాట్లాడారుతాము 2026 మార్చ్ 30లోగా నక్సల్స్ ను పూర్తిగా నిర్మూలిస్తామని అమిత్ షా తెలిపారు. "నక్సల్స్ రహిత దేశంగా మారుస్తాం. పోలీసులు, ఆదివాసీలపై దాడులు చేస్తున్న మావోయిస్టులను ఇంకా ఉపేక్షించం. కాంగ్రెస్ పాలనలో మనదేశంపై పాక్ ప్రేరేపిత ఉగ్రవాద దాడులు జరిగాయి. మోదీడీ ప్రధాని అయ్యాక తీవ్రవాదుల ఆటకట్టించారు.తెలంగాణ పసుపు రైతులకు శుభాకాంక్షలు. పసుపు బోర్డు ఏర్పాటుతో ఇందూర్ పసుపు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందనుంది.

## రైతుల అకౌంట్లలోకి రూ.20 వేలు..

### గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు


మన సాక్షి గొంతుక డెస్క్ అన్నదాతా-సుఖీభవ పథకం కింద రైతులకు రూ.20 వేలు అందించే కార్యక్రమంపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే నెల కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ డబ్బులు జమ చేస్తుంది.అదే రోజున ఏపీ ప్రభుత్వం కూడా అన్నదాతా సుఖీభవ పథకం డబ్బులు జమ చేస్తుందని ప్రకటించారు. కేంద్రం మూడు విడతల్లో అందించే సమయంలో మన పథకం డబ్బులు కూడా అందిస్తాం. ప్రతి రైతుకు రూ.20 వేలు అందించేలా చర్యలు తీసుకుంటాం..అని సీఎం చంద్రబాబు టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో స్పష్టం చేశారు.





## జె.ఈ.ఈ పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని సన్మానించిన మాజీ మంత్రి....

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 29 ( మన సాక్షి గొంతుక): వనపర్తి మండలం, గుంతతాండాకు చెందిన కేతవత్. బోజ్య కుమార్తె కేతావత్.పద్మ ఇటీవల జరిగిన జె.ఈ.ఈ పోటీ పరీక్షలలో తెలంగాణ రాష్టములో 1558 ర్యాంక్ సాధించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పద్మను ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తే రాబోవు భావితరాలకు ఆదర్శప్రాయులుగా నిలుస్తారని అన్నారుఉన్నత విద్యకోసం తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట అడ్వకేట్ అశోక్ రావు, చిట్యాల రాము, వసేరం నాయక్, శంకర్, కిషన్, నార్య తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

నియోజకవర్గ అభివృద్ధి పనుల పై చర్చసానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 29 (మనసాక్షి గొంతు క ):వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి అంశంపై శనివారం శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని ప్రత్యేకంగా కలిశారువనపర్తి నియోజకవర్గం లో చేపట్టిన పలు అభివృద్ధి పనుల గురించి వారు ప్రత్యేకంగా చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారుబిలిముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోయిన పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారని వనపర్తినే అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయేందుకు తాను పూర్తిస్థాయిలో సహజ సహకార అందిస్తానని ముఖ్యమంత్రి పేర్కొన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు

## పెబ్బేరు ఎంపీ డి ఒ ఉద్యోగవిరమణ మహోత్సవం లో పాల్గొన్న... కాంగ్రెస్ నాయకులు



ఖిల్లా ఘన పూర్ మండల్ జూన్ 29 (మన సాక్షి గొంతు క ): పెబ్బేరు మండలంలో ఎంపీడీవో గా పదవి చేపట్టిన రవీంద్ర పదవి విరమణ జరిగింది పెబ్బేరు కు ఎన్నో సేవలు చేసిన రవీంద్రకు ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులుగౌడ్ వర్కింగ్ ప్రసిడెంట్ వెంకటేష్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ యుగేందర్ రెడ్డి రాజేష్ మండల్ యువజన అధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్రామన్ గౌడ్ వినయ్ కుమార్ అయ్యవారిపల్లి లక్ష్మణ్ జి డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.



## బి.ఆర్.ఎస్ పార్టీలో భారీగా చేరికలు...

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 29 (మన సాక్షి గొంతు క ):

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డినాయకత్వములో పట్టణములో 12వార్డ్(రాజానగరం) నుండి బి.జె.పి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరినారు.వారికి లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీలో చేరిన వారిలోబి.జె.పి. నుండి కమ్మరి.రఘు,యువ మోరచ కార్యదర్శి,ఎం.వంశీ,నక్క.రాజ్ కుమార్, వడ్డే.అంజి, గణేశ్,కృష్ణ,యాదగిరి,కాంగ్రెస్ పార్టీ నుండి నక్క.విజయ కుమార్,వడ్ల.రవి కుమార్,నరేష్,మోహన్,రఘు తదితరులు ఉన్నారు.

## భీమారం మన్ కి బాత్ వీక్షిస్తున్న బీజేపి నాయకులు





మనసాక్షి గొంతుక: భీమారంమంచిరియల్ జిల్లా చెన్నూర్ నియోజకవర్గం లోని భీమారం మండల్ 130 బూత్ ఆరెపెల్లి గ్రామం లో మండల ఉపాధ్యక్షులు సెగ్గెం మల్లేష్ ఇంటి వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోది మన్ కి బాత్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి గా మార్త కుమార్ మండల ప్రధాన కార్యదర్శి మాడెం శ్రీనివాస్, బీజేపి సీనియర్ నాయకులు దుర్గం బాలయ్య,తో కలిసి చూడడం జరిగింది.

## మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై అవగాహన సదస్సు

### పాల్గొన్న నందిని విక్రమార్క మల్లు





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర క్యాంపు కార్యాలయంలో మధిర పట్టణంలో చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) ప్రాజెక్టుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మరియు అమ్మ ఫౌండేషన్ అధినేత్రి మల్లు నందిని విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి చెందిన పట్టణాలకు శుభ్రత, పారిశుద్ధ్యం మరియు సమగ్ర మౌలిక సదుపాయాలు కీలకం. మధిర పట్టణాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుంది అని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఉద్దేశమని పేర్కొన్నారు.సదస్సులో మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం నిపుణులు పాల్గొని డ్రైనేజీ ప్రాజెక్టు రూపకల్పన,అమలు విధానాలు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై వివరంగా వివరించారు.అవసరమైన సమయంలో ప్రజలు సహకరించి,ఈ ప్రాజెక్టును విజయవంతం చేయాలని కోరారు.



## పార్టీలకతీతంగా అభివృద్ధికి పాలకులు భాగస్వాములు కావాలి

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం,జూన్ 29:(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్‌లోని గ్రీన్ రిచ్ కాలనీలో పర్యటించిన మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ,ఒక కాలనీ ప్రగతిశీలంగా ఎదగాలంటే తగిన ప్రణాళిక అవసరం.అదే విధంగా రాష్ట్ర అభివృద్ధికీ వ్యూహాత్మక దృష్టి కీలకం.కానీ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రణాళిక అనే మాటే లేదు.అనిశ్చితి,ఇష్టానుసార పాలన పెరిగిపోతోంది అని విమర్శించారు.ఇందిరమ్మ ఇల్లు పథకం కేవలం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వాడబడుతోందని ఆరోపించిన మాజీ మంత్రి,అధికారులు అధికారికంగా కాకుండా రాజకీయ నేతల ఆదేశాల మేరకు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చేసింది.ఇది ప్రజాస్వామ్యానికి హానికరం.సీఎంఆర్ఫ్ నిధులు,సంక్షేమ పథకాలు అన్నీ పార్టీ అనుకూలంగా కాకుండా అందరికీ అందేలా ఉండాలి అంటూ ఘాటుగా సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.అనంతరం కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానికుల ఆహ్వానంతో అల్పాహారంలో పాల్గొన్న ఎమ్మెల్యేని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.మీ సహకారం వల్లే కాలనీలో అభివృద్ధి సాధ్యమైందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుర్ణకంటి అర్జున్,పెద్దబావి ఆనంద్ రెడ్డి,లిక్కి కృష్ణారెడ్డి,బోయపల్లి శేఖర్ రెడ్డి,పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ రాజ్,కాలనీ అసోసియేషన్ సభ్యులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , శ్రీరాములు అందెల

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ విశేషాలను దేశ ప్రజలతో పంచుకున్నారు...ప్రపంచ దేశాల్లో యోగా ప్రదర్శనలు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ గిరిజన బిడ్డలు స్వయం సహాయక బృందంగా ఏర్పడి చిరుధాన్యాలతో బిస్కెట్లు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని...వీరి విజయం దేశంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మా రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాలా సందీప్, రేసు నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ కాంగ్రెస్ సంవిధాన్ బచావో ఫ్రోగ్రామ్ కమిటీ అధ్యక్షునిగా.. పుంజల.వినయ్ కుమార్

కిసాన్ కాంగ్రెస్ మహేశ్వర్ మండల్ అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్

వినయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ కాంగ్రెస్ సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ పూంజల వినయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కిసాన్ కాంగ్రెస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గోల్లూరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్, బుడుగు రాఘవేందర్,రవీందర్ నాయక్,క్రిష్ణ పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర పిలుపుమేరకు....



ఖిల్లా గణపురం మండల్ జూన్ 29 (మన సాక్షి గొంతుక ) : ఘనపురం మండల కేంద్రంలో రచ్చబండ కార్యక్రమం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చిట్యాల రామచంద్రయ్య అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓ బి సి జిల్లా ఇన్చార్జి బెన్నూరు ఆశన్న మాట్లాడుతూ 11 సంవత్సరాల్లో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందని రైతులకు సకాలంలో సన్న కారు నుంచి ఏ రైతు కైనా రైతుబంధు సంవత్సరానికి 6000 రూపాయలు ఉజ్వాల పథకం ప్రతి కుటుంబానికి ఉజ్వల సిలిండర్ పంపిణీ ప్రతి నిరుపేదకు బ్యాంకుల్లో జీరో అకౌంట్ తెరవడం ప్రతి కుటుంబానికి రేషన్ బియ్యం ఉచితంగా ఇవ్వడం ఇలాంటి కార్యక్రమాలు జరిగిందని వాళ్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా నాయకులు విక్రం రామ్ రెడ్డి సీతారాములు శివ శంకర్ మరియు మండల నాయకులు వెంకటేష్ గోపి ముదిరాజ్ రాజు శివ వేణు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన పొన్నం ప్రభాకర్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 29 హైదరాబాద్ గోల్కొండ బోనాలతో ఈనెల 26 నుండి ఆషాడ మాస బోనాలు ప్రారంభమయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం రోజు ఆయన ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఘటోత్సవాల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. జులై 1న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం 13న ఉజ్జయిని మహంకాళి 14న రంగం 20న లాల్ దర్వాజా బోనాలు జరుగుతాయని పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రజలంతా ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృప పొందాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 30 జూన్ 2025



## నామకరణ మహోత్సవానికి హాజరైన బాసు హనుమంతు నాయుడు

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధిగద్వాల పట్టణంలోని అక్షయ బ్యాంకెట్ హాల్ లో జరిగిన సత్య నారాయణ గారి మనవరాలు నామకరణ మహోత్సవానికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారు హాజరై,చిన్నారిని ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మోనేష్,డి.శేఖర్ నాయుడు,ఎండి.మాజ్,కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## అర్ధరాత్రి పోలీస్ విధులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధిరాత్రి వేళల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించే పెట్రోలింగ్ , బ్లూ కోల్ట్స్, బీట్ డ్యూటీ లను జిల్లా ఎస్పీటి శ్రీనివాస రావు ఐపీఎస్ నిన్నా అర్ద రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా గద్వాల్ పట్టణం లోని %ూ=% చౌక్, న్యూ బస్ స్టాండ్, కృష్ణ వేణి చౌక్ ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు చేసి పెట్రోలింగ్, బీట్, బ్లూ కోల్ట్స్ డ్యూటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా విధులలో ఉన్న అధికారులతో, సిబ్బంది తో ఎస్పీ మాట్లాడుతూ అర్ద రాత్రి రోడ్లమీదకు వారిని తనిఖీలు చెయ్యాలని, అనుమానాస్పద వ్యక్తులను ఫ్రింగర్ ప్రింట్ ద్వారా పాపీలన్ డివైస్ లో చెక్ చెయ్యాలని అన్నారు. ప్రతి వాహనదారుడిని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చెయ్యాలని, వాహనాలను తనిఖీ చెయ్యాలని ఆదేశించారు. లాడ్జీలలో తనిఖీలు చేపట్టి కొత్తగా ఉండే వారి వివరాలు పరిశీలించాలని , బీట్ సిబ్బంది కాలనీలలో విస్తృతంగా తిరగాలని, ప్రాపర్టీ నేరాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎస్పీ గారి వెంట డి. ఎస్పీ మొగిలయ్య, సి ఐ టంగుటూరి శ్రీను, ట్రాఫిక్ ఎస్సై బాలచందర్ అన్నారు.



## పేద బాల బాలికలకు ప్రతినెల 4 వేల ఆర్థిక సహాయం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 29 హైదరాబాద్ ఆర్థిక సమస్యలతో బాధపడుతూ కడుపేదరికంలో ఉన్న కుటుంబాల 18 ఏళ్ల లోపు బాల బాలికలకు హైదరాబాద్ బాలల పరిరక్షణ విభాగం ప్రత్యేక ఆర్థిక సాయం అందజేయనున్నట్లు వారు తెలిపారు. తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ పిల్లల చదువులకు ఆటంకం ఏర్పడిన కుటుంబాలు దీనికి అర్హులుగా వారు తెలిపారు. ప్రతినెల రూ 4వేల రూపాయలు బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని వారు అన్నారు జులై 22 లోగా లకిడికపూల్ లోని బాలల పరిరక్షణ విభాగంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కాగా ఈ ఆర్థిక సహాయం 150 మంది బాలబాలికలకు మాత్రమే ఈ సహాయం అందుతుందని తెలిపారు. ముందుగా వచ్చిన దరఖాస్తులు పరిశీలించి 150 మందిని ఎంపిక చేస్తామని అనంతరం వారి వారి బ్యాంకుల ఖాతాల్లో ప్రతినెల 4 వేల రూపాయలు జమ చేస్తామని వారు తెలిపారు. దీనికోసం దరఖాస్తు చేసుకునేవారు జులై 22లోగా చేసుకోవాలని సూచించారు.



## పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న... ఎన్ పి ఆర్ఢి ఇండియా సభ్యులు

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 29(మన సాక్షి గొంతు క ): వనపర్తి జిల్లా. గాంధీ నగర్ లో, ఎన్. పి.ఆర్. డి. ఇండియా. మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణమ్మ కూతురు పుట్టు చీర కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు, సి,మధు.మరియు విజయ్, జనార్దన్, రాజు రాజు సురేష్, శివుడు, మహేశ్వరీ, సుశీల, గోవిందమ్మ, శాంతమ్మ, రాంళీ, శాంతి,విజశ్రీ, మైముదా తదితరులు పాల్గొనడం జరిగింది.



## డాక్టర్.మోహన్ రావు కు ఘన నివాళులు అర్పించిన తౌర్ర విష్ణు

జూన్ 29 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)జూబ్లీహిల్స్ లో ప్రముఖ పారిశ్రామిక వేత్త ,దాత డాక్టర్ దొడ్డ మోహన్ రావు దశదిన కర్మలో ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తౌర్ర విష్ణు హాజరై డాక్టర్ దొడ్డ మోహన్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా తౌర్ర విష్ణు మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామిక వేత్త ,దాత డాక్టర్ దొడ్డ మోహన్ రావు తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు, మనుషుల్లో దేవుడు మా మోహన్ రావు సార్ అని ఆయన జీవితం ఒక సువర్ణ అధ్యాయం అని ఎంతోమందికి రెండు చేతుల సహాయం చేసిన గొప్ప వ్యక్తి అని దేవాలయాలకు ,తను నమ్ముకున్న వారికి లెక్క లేనన్ని దానాలు ధర్మాలు చేసిన అభినవ దాన కర్ణుడు మా డాక్టర్ మోహన్ రావు అని అలాంటి మంచి మనసున్న మారాజు ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకున్నారు,ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి ,మహేష్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు,

## నిత్యజీవితంలో యోగా అనేది ఒక భాగం :- సఫైర్ అపార్ట్మెంట్ మహిళా అధ్యక్షురాలు చైత్రిక




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామంలో గల సుభిషి సఫైర్ అపార్ట్మెంట్లో ప్రతి ఆదివారం యోగా నిర్వహిస్తున్నారు. యోగాకు ముఖ్య అతిథిగా సఫైర్ అపార్ట్మెంట్స్ మహిళ అధ్యక్షురాలు చైత్రిక పాల్గొని మాట్లాడుతూ యోగా అనేది నిత్యజీవితంలో ఒక భాగమైందని తెలిపారు. ప్రస్తుతం 175 దేశాల్లో యోగాను నిర్వహిస్తున్నారు. యోగ అనేది శ్వాస, ధ్యానము, అనేక భంగిమలతో కూడిన ప్రాచిన అభ్యాసమని తెలియజేశారు. యోగా వలన శరీరానికి, మనసుకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. శరీరాన్ని ఫిట్ గా ఉంచుతుంది. యోగ వలన మనసు ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కోచ్ అంజిరెడ్డి, అర్జున్ రెడ్డి, శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవాలనే సవాల్ చేసేలా విషపు రాతలు



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లో తెలంగాణ ఉద్యమ మహిళ నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ లావణ్య జగన్, మాట్లాడుతూ...- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పైదురుద్దేశపూర్వకంగా అసత్య వార్తలు ప్రసారం చేసిన మహా టీవీ చానెల్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమ నాయకురాలుబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు లావణ్య జగన్ డిమాండ్ చేశారు.- కేటీఆర్పై జర్నలిజం ముసుగులో మహాటీవీ యాజమాన్యం వ్యక్తిగతంగా విషం చిమ్ముతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు..- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు కథనాలు మహాటీవీ వార్తలు ప్రసారం చేస్తున్నదని ఆరోపించారు..- ఒక మీడియాఛానల్,యూట్యూబ్ ఛానల్, నీచతి నీచమైన స్థాయికి దిగజారి, మా పార్టీ వర్కింగ్రెసిడెంట్ కేటీఆర్ పై కుటుంబ సభ్యులపైనఅసభ్యకరమై, వ్యక్తిగత దాడులను ప్రసారం చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతు రాజకీయ అజెండాను ముందుకు తీసుకుని వెలుతుందన్నారు..ఆరు గ్యారెంటీల అమలు, 420 హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు.

## ఎమ్. వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ఎమ్ వి ఫౌండేషన్ (మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ టీ. సత్యనారాయణ మండల్ కో ఆర్డినేటర్ పేరెంట్స్ కమిటీ ఆరుట్ల సభ్యులు కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో 5 సెంటర్లలో అంబేద్కర్ భవనం, సుందరయ్య నగర్, విశ్వకర్మ భవనం,వికలంగులభవనం,వెంకటేశ్వరా కాలనీ, బస్టాండ్ భవనం,హాస్టల్ భవనంలలో 500 మంది విద్యార్థిని విద్యార్థులు 3వ తరగతి నుండి పదవ తరగతి పిల్లల వరకు టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. ఎమ్ వి ఫౌండేషన్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులలో ఉన్నటువంటి నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం అర్హులైన పిల్లలందరినీ బడిలో చేర్పించడం, పిల్లల ఉన్నత శిఖరాల కోసం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్ వి ఫౌండేషన్ రెమిడీయల్ ఇంచార్జ్ రాధిక , ఆరుట్ల గ్రామ వివో ఏ లు నూకం సంతోష, పల్లె రుద్ర,తలారి ప్రమీల,ఆందోజు చామంతి, రజిత, ఎస్ సునీత ఎల్ మంజుల, కో ఆర్డినేటర్ బి సంగీత,రెమిడీయల్ టీచర్కె సరిత రెమిడీయల్ టీచర్ భూదేవి,జోగు వినోద్ కుమార్, సిఎఫ్ఎల్ ,ఎస్ బి ఐ పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో పూలే చిత్రానికి టాక్స్ మినహాయింపు ఇవ్వాలి.. మహేష్ కుమార్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 29 హైదరాబాద్ పంజాగుట్ట పివిఆర్ థియేటర్ లో పూలే సినిమా చూసిన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే కృషిని కొనియాడారు. సావిత్రిబాయిను చదివించడం ద్వారా మహిళా విద్యకు మార్గం చూపారని ఆయన అన్నారు. భారతదేశంలోని శూద్రులు దళిత బహుజన ఆదివాసి గిరిజన ముస్లిం మైనార్టీలు బ్రాహ్మణీయ కుల వ్యవస్థలో బానిసలుగా ఉన్నారని వీరు అమెరికాలోని నల్లజాతి బానిసల్లాగా ఉన్నారని చెప్పిన మొట్టమొదటి వ్యక్తి పూలే అని ఆయన అన్నారు. అణిచివేత వివక్షలను అర్థం చేసుకోకపోవడం అందుకు చదువు లేకపోవడమే మూలమని పూలే గ్రహించాడు. శూద్రులు అగ్రవర్ణాలకు సేవలు చేయాలి గాని విద్య నేర్చుకోకూడదని బ్రాహ్మణులు ఆయన తండ్రి గోవిందరావును బెదిరించి పూలే చదువు మానిపించారు బ్రాహ్మణులు కుటికలో పాయల్ని గమనించిన పూలే తన తండ్రి స్నేహితులైన క్రిస్టియన్ మిషనరీ పాఠశాలలో మళ్ళీ విద్యాభ్యాసం ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. ఈ సినిమా ఉత్తమంగా తెరకెక్కించారని దర్శకుడు నటీనటులను అందరికీ అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ చిత్రానికి టాక్స్ మినాయింపు కల్పించాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు ఆయన చెప్పారు ప్రజలంతా ఈ చిత్రం తప్పక చూడాలని ఆయన పిలుపునిచ్చారు.



## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 29 హైదరాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఆదివారం తాడు బండ్ హనుమాన్ దేవాలయం ప్రాంతంలోని చందూలాల్ బౌలి కాలనీలో సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్ కు అధికారులకు సూచించారు. కంటోన్మెంట్ పరిధిలో గల ప్రతి కాలనీలో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక వసతులు దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి ముందడుగు వేస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చందూలాల్ కాలనీ బౌలీ కాలనీ వాసులు మహిళలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## కోట వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

### డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారిగా పనిచేస్తూ ఈ నెల 30వ తేదీన ఉద్యోగ పదవీ విరమణ చేయుచున్న రామన్నపాలెం బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి కోట వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ ఫంక్షన్ ఈరోజు మధిరలోని రెడ్డీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ మనం ఉద్యోగంలోకి వచ్చిన రోజే మన రిటైర్మెంట్ తేదీ కూడా నిర్ణయించబడుతుంది, ఈ మధ్యకాలంలో మనము ఏ విధమైన సేవలు అందించామో అదే మన చరిత్రగా ఉంటుంది. కోట వెంకటేశ్వర్లు ఏస్థాయిలో ఉన్న విద్యార్థుల సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడ్డారని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పేపర్స్ మొత్తం వారం రోజుల్లోగా పూర్తి చేసి వారికి అందిస్తామని, రిటైర్మెంట్ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని చెప్పారు.కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ కోట వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగిగా మరియు వసతి గృహ సంక్షేమ అధికారిగా చాలా బాగా పనిచేశారని, పిల్లలను కన్న బిడ్డల్లా చూసుకున్నారని, వృత్తి ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించారని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో మధిర సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు , మహబూబాబాద్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి, శివ భాస్కర్, టీఎన్జీవోస్ సత్తుపల్లి అధ్యక్షుడు సిహెచ్ కృష్ణ , హాస్టల్ వెల్ఫేర్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఎస్.వెంకట్ రెడ్డి , జాయింట్ సెక్రెటరీ ఆర్.నాగరాజు, ఆఫీస్ సూపర్నెంట్ వెక్కిరాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అస్లాం ఖాన్, వసతి గృహ సంక్షేమ అధికారులు, శరత్ బాబు, అంజి బాబు, ధనలక్ష్మి, ప్రభాకర్, సలీం, వెంకటేశ్వర్లు, మరియమ్మ, జానీ బేగం, రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, నాగరాజు, రమేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## నగర ప్రజలు మంజీరా బ్యారేజ్ పై వస్తున్న అపోహలు నమ్మొద్దు.. ఎండి అశోక్ రెడ్డి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 29 హైదరాబాద్ గ్రేటర్ హైదరాబాద్ నగరవాసులు మంజీరా బ్యారేజ్ కు ముప్పు ఉందని వస్తున్న వార్తలను నమ్మొద్దని జలమండలి ఎండి అశోక్ రెడ్డి అన్నారు. నగరానికి తాగునీరు అందించే మంజీరా బ్యారేజ్ కు ఎలాంటి ముప్పు లేదని ఆయన స్పష్టం చేశారు. మంజీరా బ్యారేజ్ పై వస్తున్న వార్తలు అవాస్తవమని దిగువన ఆప్రాన్ కొంతమేర దెబ్బ తిన్న మాట వాస్తవమేనని దానికి మరమ్మతులు 3.52 కోట్లతో తక్షణ మరమ్మతులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంజీరా బ్యారేజ్ పై జలమండలి ఎండి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మంజీరా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ఆధునీకరణ కోసం 600 కోట్లు ఖర్చు చేయనున్నామని బ్యారేజ్ కి ఎటువంటి ఇబ్బంది లేదని ఇది అపోహాలు సృష్టించే వారి కథ అని అది నమ్మవద్దని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జలమండలి అధికారులు పాల్గొన్నారు.

## బొంగులూరు సమీపంలో ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్ ప్రారంభం


-మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ
-కేవలం ర్యాంకులకే కాకుండా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి






మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బొంగులూరు సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో నిర్మితమైన ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్ శనివారం చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శిరీష్ తుర్లపాటి అఆధ్యర్యంలో సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్ ప్రారంభోత్సవాన్ని శుభారంభం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%౯%నేటి ఆధునిక యుగంలో కేవలం ర్యాంకులకే పరిమితం కాకుండా విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవడం అవసరం. మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, సమాజంపై బలమైన అవగాహన విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుంది. ఈ తరహా విశిష్ట విద్యాసంస్థలు మన ప్రాంతానికే కాదు, సమాజానికే మేలు కలిగించే విధంగా ఉండాలని అన్నారు.టీపీసీసీ కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ మంగమ్మ మాట్లాడుతూ...పిల్లల ఎదుగుదల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో బోధన అందించాలన్న సంకల్పంతో ఈ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడి విద్యార్థులు భవిష్యత్‌లో ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ప్రతిష్ఠాత్మక సర్వీసుల్లో ప్రవేశించి తమ ప్రతిభను చాటాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ స్కూల్ విద్యా రంగంలో ఓ మోడల్‌గా నిలవాలి. బలమైన పాఠ్య ప్రణాళిక, ఉత్తమ ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులు దేశ సర్వీసుల్లోకి చేరే విధంగా తీర్చిదిద్దాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ఇస్రో మాజీ మిషన్ డైరెక్టర్, సీనియర్ సైంటిస్ట్ డా. టీ. కే. సుందర మూర్తి,ప్రాకృత సంకృతిక నవల రచయిత,రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీతడా. యేండమూరి వీరేంద్రనాథ్,రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ కే. శివ సేన రెడ్డి,స్కూల్ డైరెక్టర్ రాహుల్ అప్పని, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కరాచారి పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల చైర్మన్ శిరీష్ తుర్లపాటి, కోఫౌండర్ రాధిక తుర్లపాటి ,డైరెక్టర్ ఆపరేషన్ రాహుల్ పాని ,బొంగులూరు బ్రాంచ్ ఇంచార్జ్ శ్రీనివాస పోలా ,నవ్య పోలా హనిస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే కేటీఆర్ పై దుష్ప్రచారం



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ....-ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు కథనాలు మహాటీవీ వార్తలు ప్రసారం చేస్తున్నదని ఆరోపించారు..-ఒక మీడియా ఛానల్,యూట్యూబ్ ఛానల్, నీచతి నీచమైన స్థాయికి దిగజారి, మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కుటుంబ సభ్యులపైన అసభ్యకరమైన, వ్యక్తిగత దాడులను ప్రసారం చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతు రాజకీయ అజెండాను ముందుకు తీసుకుని వెలుతుందన్నారు..ఆరు గ్యారెంటీల అమలు, 420 హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు.

## ఆరుట్ల గ్రామంలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ త్వరలో ప్రారంభిస్తాం
## మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సొసైటి బ్యాంక్ ఆవరణలో మంచాల వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రైతులకోసం నిర్మిస్తున్న కూరగాయలమార్కెట్ పనులను పాలకవర్గం సభ్యులతో కలిసి పరిశీలించిన మంచాలవ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి.మంచాల మండలం పంచాయతీరాజ్ శాఖ అధికారులు డిఈ అబ్బాస్, ఏ ఈ మల్లరెడ్డి, ఈసందర్భంగా ఛైర్మెన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ..ఆరుట్లగ్రామంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కూరగాయాల మార్కెట్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.రైతులు కూరగాయలు అమ్ముకోవటానికి అన్ని వసతులతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా షెడ్లు ఏర్పటు చేస్తున్నామని అన్నారు.రాబోయే రోజుల్లో రైతులు పండించిన కూరగాయలు నగరానికి వెళ్లి అమ్ముకోకుండా ఆరుట్ల మార్కెట్లోనే రైతులు కొనుగోలు చేసుకునేలా ప్రణాళిక రూపొందిస్తాంమని అన్నారు. ఆరుట్ల కూరగాయల మార్కెట్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించి ఆదర్శ కూరగాయలమార్కెట్ గా పేరుపొందేలా తీర్చిదిద్దుతాం. త్వరలో మార్కెట్ పనులు పూర్తిచేసి ప్రారంభిస్తాం అన్నారు.కూరగాయాలమార్కెట్ నిర్మాణానికి అన్ని విధాల సహకరించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ లు వింజమూరి రాంరెడ్డి, జెనిగె వెంకటేష్ యాదవ్, ఆరుట్ల గ్రామ మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జంగిలి జంగయ్య మృతి బాధాకరం

ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కప్పాడు గ్రామం నిరంజన్ రెడ్డి ఆత్మీయుడు రాజశేఖర్ తండ్రి జంగిలి జంగయ్య (మేస్త్రి) 25/06/2025 రోజున మరణించారు, అందుబాటులో లేనందున ఆదివారం ఈ విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం మండల మాజీ ఎంపీపీ , ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి కప్పాడు గ్రామానికి వచ్చి రాజశేఖర్ ని ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులు సమర్ధనీయం కాదని, ప్రతిపక్షాలు హుందాతనాన్ని ప్రదర్శించాలి గాని వీధి రౌడీ ల్లాగా ప్రవర్తించడం సమంజసం కాదని న్యూస్ ప్రధాన కార్యాలయం పై ప్రతిపక్ష పార్టీల నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించి, ఆర్థిక సంక్షోభాన్ని తెచ్చి అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని అప్పులు తీర్చుకుంటూ, తెలంగాణ రాష్ట్రాన్ని తిరిగి సరైన రీతిలో నడిపించడానికి నాన యాతన పడుతూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేస్థూ, హైదరాబాద్ మహా నగరానికి పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుంటే, గత ప్రభుత్వం చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే చేసిన తప్పులను కప్పిపుచ్చాలనే ధోరణితో, మీడియాలో వస్తున్న కథనాలు ప్రసారాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కథనాలు ప్రసారాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సింది పోయి, ప్రజాస్వామ్య విధానానికి విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించి వీధి రౌడీల్లాగా మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై దాడి చేసి ఒక భయానక వాతావరణాన్ని సృష్టించడం అంత మంచిది కాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించిన వారందరిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టాలని, చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి దొంగదారులు వెతుక్కోవడం ప్రజలందరూ గమనిస్తున్నారని, పోలీసు యంత్రాంగం ఇప్పటికైనా నేరస్తులను పట్టుకుని శిక్షించాల్సిందేనని, ఇకముందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారికి కఠినమైన శిక్షలు పడే విధంగా అటు ప్రభుత్వ యంత్రాంగం ఇటు అధికారులు కఠినంగావ్యవహరించాలనికప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తెలియజేశారు

## యాచారం సహకార సంఘం చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డికి మాతృ వియోగం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పిఏసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి తల్లి తోటి రెడ్డి యాదమ్మ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయనతోపాటు సత్తు వెంకట రమణారెడ్డి, కర్నాటి రమేష్ గౌడ్, చీరాల రమేష్, పాచ్య భాష, ఏర్పుల చంద్రయ్య, ఓరుగంటి యాదయ్య గౌడ్, శంకర్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమ నేతకు జోహార్లు

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. తెలంగాణ ఉద్యమ మహిళ నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ లావణ్య జగన్ మాట్లాడుతూ... సాయి చందు మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు.. పార్టీలో ఎక్కడ ప్రోగ్రాం లో పాల్గొన్న ముందుగా వచ్చేది జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ మొదలుపెట్టి తెలంగాణ సమాజానికి అంటరానితనం లేదు అని తన ఆట పాటల ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఒక గాయకుడిగా ఒక ప్రజా నాయకుడిగా ఎన్నో సేవలందించినటువంటి సాయి చందు కి ఘన నివాళి తెలంగాణ బిడ్డలు ఎప్పటికీ నిన్ను మరువలేరు అంటూ.. తెలంగాణ ఉద్యమ మహిళ నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ లావణ్య జగన్ తెలియజేశారు

## చేప పిల్లలకు బదులుగా నగదు జమ చేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల ఉచిత చేప పిల్లలకు బదులుగా తమ సొసైటీ ఖాతా కు నగదు బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం తిప్పాయిగూడ గ్రామంలో ఆదివారం తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ ఆధ్వర్యంలో మేలు రకమైన చేప పిల్లల కోసం మత్స్య కారులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లల పంపిణీ టెండర్ల ద్వారా ఇవ్వడం వలన సదరు కాంట్రాక్టర్లు అవకతవకలకు పాల్పడుతున్నాడు. దింతో నాసిరకమైన చేప పిల్లలను లేటుగా ఇవ్వడం వల్ల వాటి ఎదుగుదల సరిగ్గా పెరగడం లేదని, కాబట్టి దానివల్ల మా జీవనోపాధి దెబ్బతింటుంది. మా సోసైటీ గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లలు తీసుకోలేదు. అందువలన తిప్పాయిగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ఉచిత చేప పిల్లలకు బదులుగా తమ సోసైటీ ఖాతా నెంబర్ 3071 లోకి చేప పిల్లల కొనుగోలు అయ్యో ఖర్చు నగదును బదిలీ చేస్తే మేలు రకమైన చేప పిల్లలను కొనుగోలు చేసి నాణ్యమైన చేపలను పెంపకం చేసి వాటిద్వారా మా జీవనోపాధి మెరుగుపర్చుకోగలమని, అదేవిధంగా మా సోసైటీ కి కమ్యూనిటీ హల్ కూడా లేదని దానికి రూ.20 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని లేఖను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు.ఈ కార్యక్రమంలో గోరెంకల గోపాల్ టిఎంకెఎంకెఎస్ గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మదాసు యాదయ్య, చెక్క కిష్టయ్య, కోషాదికారి గోరెంకల చంద్రయ్య, చెక్క పెద్ద కిష్టయ్య, గోరెంకల బుగ్గరాములు, మత్స్య కారుల సంఘం డైరెక్టర్లు గోరెంకల చిన్న గోపాల్, గోరెంకల వెంకటేష్, గోరెంకల గాలయ్య, గోరెంకల రమేష్, గోరెంకల శ్రీను, గోరెంకల ప్రభాకర్, చెక్క శ్రీను, చెక్క యాదగిరి, మదాసు రవి, మదాసు లింగస్వామి, గోరెంకల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 30 జూన్ 2025

## శ్రీ ఈరా నాగమ్మ ఆలయానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి విరాళం



కొండారెడ్డిపల్లి, జూన్ 29 (మన సాక్షి గొంతుక):శ్రద్ధ, భక్తి కలగలిసిన పుణ్యక్షేత్ర నిర్మాణానికి మరొక దౌత్యనాయకుడు చేయూత ఇచ్చారు. కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్మించబడుతున్న శ్రీ ఈరా నాగమ్మ ఆలయ నిర్మాణానికి రాష్ట్ర శాసన మండలి సభ్యుడు నవీన్ కుమార్ రెడ్డి తన వంతు సహాయంగా రూ.1,00,000 విరాళాన్ని ప్రకటించి, చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు. మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు మాట్లాడుతూ, "నగదు కంటే విలువైనది నిబద్ధత. గుడి కోసం పోరాడిన గ్రామస్తుల ఆకాంక్షకు న్యాయం జరిగిందని మనసారా సంతోషిస్తున్నా" అన్నారు.కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "మతసామరస్యానికి ప్రాతినిధ్యంగా నిలిచే ఈ ఆలయం నిర్మాణానికి సహాయం చేయడం గొప్ప మనసుకి నిదర్శనం" అన్నారు.బీఆర్ఎస్ నాయకులు దినేష్ సాగర్, మధు, కర్ణకోట నరేందర్, అమరేందర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆంజనేయులు, శ్రీకాంత్ పోమాలపల్లి పాల్గొని ఎమ్మెల్సీ నిర్ణయాన్ని అభినందించారు. "సామాజిక సేవకు రాజకీయ గీతలు ఉండవు. ఇలాంటి విషయాల్లో నాయకులు ముందుకు రావడం ఆనందించదగ్గది" అని వారు పేర్కొన్నారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, "ఆధ్యాత్మికత సమాజాన్ని కట్టిపడేసే శక్తి. గ్రామస్థుల మనోభావాలను గౌరవిస్తూ ఆలయ నిర్మాణానికి నా వంతు సహాయం అందించాను. ఇది నా బాధ్యతగా భావిస్తున్నాను" అని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "ఈ ఆలయం కేవలం పూజాకేంద్రం మాత్రమే కాదు%ా% గ్రామం గర్వించదగ్గ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీరిగిందా" అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం గ్రామస్తుల ఉత్సాహం, నాయకుల ప్రోత్సాహంతో ఆదర్శంగా నిలిచింది. త్వరలోనే ఆలయం పూర్తై ప్రతిష్ఠ కార్యక్రమాలు జరపాలని స్థానికులు ఆకాంక్షించారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను కలిసిన యంజాల యాదయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: సోమాజిగూడ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే ను అందించి శుభాకాంక్షలు తెలిపిన నంది వనపర్తి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యంజాల యాదయ్య, ఆయనతోపాటు వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ఉన్నారు.



## ప్రధాన మంత్రి మాన్ కి బాత్ ని విక్షించిన భాజపా నాయకులు

మన సాక్షి గొంతుక /మల్యాల మల్యాల కేంద్రంలో ఆదివారం జిల్లా పార్టీ ఆదేశానుసారం భారతీయా జనత పార్టీ మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో లో జిల్లా ఉప్యాధ్యక్షుడు బింగి వేణు, బూతుఅధ్యక్షులు మరియు కార్యకర్తలు భారత ప్రదాని నరేంద్ర మోడీ మాన్ కి బాత్ ని వీక్షిస్తున్నారు.ఈ సందర్భంగాముగా బీజేపీ మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ మండలోని ప్రతి శక్తి కేంద్రంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం లో పాల్గొని మాటలని ప్రజలోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్య వంతులని చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





మన సాక్షి గొంతుక /మల్యాల మల్యాల మండలం కేంద్రానికి చెందిన గసిగంటి అజయ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యము, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,10,000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు..అలాగే నూక పల్లి గ్రామానికి చెందిన బీణవేణి పెద్దన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10, 000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది.అదే గ్రామంలో మరో మృతులు కనకట్ల హిమబిందు ,మరియు రంగినేని జడల నరసయ్య, నులుగొండ భూమన్న లు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారితోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుముత్యం శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, కనకట్ల జలంధర్, మిట్టీ శీను, ముధం మల్లేశం, చిర్రా ప్రవీణ్, రాజా నర్సింగరావు, గోగురు మహిపాల్ రెడ్డి, కటుకూరి ప్రశాంత్, కొరేపు వెంకటేష్, చిలుమల్ల రాజలింగం, బండి రవి, ప్రభాకర్, కమలాకర్, మేక మనోజ్, ప్రసాద్, నివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి హేయమైన చర్య.



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజలు సంతోషాలతో ఉంటుంటే ఓర్వలేని టిఆర్ఎస్ నాయకులు వారి ఉనికి కోసం ప్రెస్ మీట్లు పెడుతూ అభివృద్ధి ప్రదాత భట్టి విక్రమార్కపై ఆరోపణలు చేయడం నీచమైన చర్య.10 సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో రాష్ట్రాన్ని దివాలా తీయగా నేడు ఆర్థిక మంత్రిగా ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ, అభివృద్ధి,సంక్షేమానికి వెనకాడకుండా రాష్ట్రాన్ని పాలిస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిపై కమల్ రాజు బోనకల్లో ప్రెస్ మీట్ పెట్టి అవాకులు, చవాకులు మాట్లాడడం మానుకోవాలి. భట్టి విక్రమార్కని విమర్శిస్తే పెద్ద నాయకుడు అవుతారేమో అనుకొని కమల్ రాజు మాట్లాడుతున్నారు.ఈ తీరు మారకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

## బోనకల్ మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన లింగాల కమల్ రాజు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఇరుగు సురేష్ గారి తల్లి గారు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం గార్లపాడు గ్రామంలో సీపీఎం పార్టీ సానుభూతిపరురాలు గుడికందుల సావిత్రమ్మ గారు ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తల్లీ... నీకు వందనం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 29 హైదరాబాద్ అడవి ముఖద్వారం లో ఆ ఊరు. ఆ ఊరు చివరలో ఒక ఇల్లు. ఆ ఇంటిలో అమ్మ, నాన్నకి ఒక కొడుకుమండల శ్యామ్ సుందర్ రెడ్డి ఆ ఊరి పేరు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని కోల్ బెల్ట్ ను అడవిని కలిపే మామిడి తోటలు తోరణాలు గా కల్గిన మామిడిగట్టు. ఆ ఇల్లు సోషలిస్టు రాజిరెడ్డి అమృతమ్మలది.చౌక నేలను చదును చేసి, స్వేదం నింపి తియ్యటి మామిడి పండ్లను పండించడం వారి వృత్తి.సమాజం లో అసమానతలను చదును చేసే సేద్యగాళ్లకు ఆ ఇల్లు నీడనిచ్చింది.ఆ ఇంటిలోని అమ్మ అన్నం పెట్టి ఆకలి తీర్చింది.అగరగూడ ఎదురు కాల్పులనబడే హత్యకాండ లో మరణించిన లలితక్క మొదలుకుని, సందే రాజమొగి ఓ-పద్మక్క, ఆనంద్ తో పాటు నిన్న మొన్న ఆదివాసీ కాళ్ళ కింది ఖనిజాలు కాపాడే భాధ్యతలో కార్పొరేట్ ను కాపాడే కర్కశ తూటాలకు నేలకొరిగిన ఆడెల్లు వరకు ఎందరెందరో చీకటి మాటున ఆ ఇంట్లో బువ్వ తిని సేద తీరినవారే.తల్లి కోడి లెక్క అట్లా ఎంతోమందిని కాపాడింది. అమృతం పంచిన అమృతమ్మ తొంభయి యేండ్ల ఆ తల్లి ఈ రోజు 29-జూన్-2025(ఆదివారం)నాడు జీవిని వదిలింది. సోషలిస్టు పార్టీ సభ్యునిగా కొనసాగి... మంచితనం తన తనం చేసుకున్న నాన్న తొంభయి అయిదేళ్ల రాజిరెడ్డి అలిజీమర్స్ తో చిన్నపిల్లవాడైపోయాడు.కొడుకు శ్యామ్ ఆ తల్లి పార్థివ దేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించాడు.బతికినన్నాళ్ళు విప్లవాన్ని సాకిన ఆ తల్లి చనిపోయి పది మంది వైద్యులను తయారు చేస్తోంది.ఇది కదా అమరత్వమంటే.పరోపకారార్థం మిదం శరీరం.అమ్మా... నీకు విప్లవాభివందనాలు.

## పరామర్శ కార్యక్రమంలో చిచ్చు



షాద్నగర్ టౌన్, జూన్ 29 (మన సాక్షి గొంతుక)కేశంపేట మండలంలో గిరిజన నాయకుడు రాంబల్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆదివారం పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన అనంతరం బీఆర్ఎస్ లోపలే మాటల తూటాలు పేలాయి. తిమ్మాపూర్ చౌరస్తా వద్ద హరీష్ రావుకు స్వాగతం పలికిన నేతలపై మండల స్థాయి నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, తిమ్మాపూర్, కేశంపేట తదితర ప్రాంతాల నుంచి కార్యకర్తలు హరీష్ రావుకు స్వాగతం పలికేందుకు విచ్చేసారు. కాన్వాయ్లో హరీష్ రావును ముందుగా తిమ్మాపూర్ వద్ద ఆపి పూలమాళ్లు వేసి ఘనంగా సత్కరించారు.అయితే, ఈ స్వాగత కార్యక్రమంపైనే వివాదం చెలరేగింది.కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ,ఇక్కడ కార్యక్రమం ఉండగా, ముందే మరో మండలంలో స్వాగతాలు అవసరమా? ఇది ఏదో రాజకీయ ప్రదర్శనలా ఉంది. పార్టీలో సామరస్యంతో పనులు జరగాలి.అనంతరం ఎమ్మెస్ సత్యనారాయణ స్పందిస్తూ,ప్రతి నాయకుడికి గౌరవం ఉంది. ఎవరి ప్రాంతాల్లో వారు కార్యక్రమం నిర్వహిస్తే పార్టీకి నష్టం లేదు. కానీ కార్యకర్తల దృష్టిలో ఈ విధమైన చర్యలు భిన్న అభిప్రాయాలు కలిగిస్తాయి.స్వాగతానికి సంబంధించిన అంశంలో చిన్నపాటి మాటల తేడా భారీ స్థాయిలో సమావేశాల తరువాత వాదోపవాదాలకు దారి తీసింది. హరీష్ రావు వెళ్లిపోయిన తర్వాత చోటు చేసుకున్న ఈ పరిణామాలపై కార్యకర్తల్లో తీవ్ర చర్చ సాగుతోంది.పార్టీలో ఒకరిపై మరొకరికి ఆధిపత్యం చూపించే ప్రయత్నాలు మంచివికావని, ఆత్మీయతతో ముందుకు సాగాలని పలువురు సీనియర్ నేతలు సూచించారు

## చెరువులు,కుంటలు వెంటనే నింపాలి

### సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిండుకుండల చెరువులు నిండి కళకళలాడే గ్రామాలు నీళ్లు లేక ఏడారి అయ్యేదాకా చూస్తారా అని సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు ఓ ప్రకటన ద్వారా మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో బచ్చన్నపేట మండలంలో ఏనాడు నీటి కొరత ఏర్పడలేదు అని, బిఆర్ఎస్ ప్రభుత్వం ముందస్తుగా చెరువులను గోదారి జలాలతో నింపడంతో రైతులు పంటలను సమృద్ధిగా పండించే వారు అన్నారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువులు నింప లేకపోతున్నారని, దీని ద్వారా రైతులకు నీటి కొరత ఏర్పడి వ్యవసాయం మీద తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. గతంలో నీళ్లు విడుదల చేయక వరి పంట పండించే రైతులకు భారీ నష్టం జరిగిందని అన్నారు. ఇరిగేషన్ డి ఈ, ఏ ఈ, మంగీలాల్ బచ్చన్నపేట మండలానికి నీటిని విడుదల చేయమని ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చెరువులు, కుంటలను వెంటనే నింపి రైతులకు నీటిని అందించాలని కోరారు.